# తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటి

## తెలంగాణ రాష్ట్రం

**TSUTF, TPTF, DTF, STF, TSPTA, TGHMA, DGTU, BTF, TUTA, TSCSTTA, TGPETA.**

**డోర్ నెం.1-2-288/8, చెన్నుపాటి భవన్ , దోమల్‌గూడ, హైదరాబాద్ - 500029**

---

ప్రచురణార్థం: తేది. 20.09.2016

## సిపిఎస్ రద్దుకై అక్టోబర్ 1న చలో హైదరాబాద్

కంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం (CPS) రద్దు చేయాలని, పాతపెన్షన్ పథకాన్ని పునరుద్దరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటి ఆధ్వర్యంలో అక్టోబర్ 1న నిర్వహించ తలపెట్టిన **"చలో హైదరాబాద్"** కార్యక్రమం గోడపత్రికలను మంగళవారం నాడు TSUTF కార్యాలయంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటి నాయకులు విడుదలచేశారు. ఈ నెల 21 నుండి 24 వరకు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటి నాయకులు 27 జిల్లాల ముఖ్య కేంద్రాలలో పర్యటించి ఉపాధ్యాయులను పోరాటానికి సమాయత్తం చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో TSUTF అధ్యక్షులు ఎ.నర్సిరెడ్డి, TPTF అధ్యక్షులు బి.కొండల్‌రెడ్డి, DTF ప్రధాన కార్యదర్శి ఎం.ఎన్.కిష్టప్ప, STF అధ్యక్షులు యు.పోచయ్య, TSPTA అధ్యక్షులు సయ్యద్ షౌకత్ అలి, DGTU అధ్యక్షులు ఆశీర్వాదం, BTF అధ్యక్షులు కొమ్ము రమేష్, TGPETA అధ్యక్షులు రామయ్య, TUTA అధ్యక్షులు మసూద్ అహ్మద్, TSCSTTA అధ్యక్షులు జాడి రాజన్న, TSUTF ప్రధాన కార్యదర్శి చావ రవి, TPTF ప్రధాన కార్యదర్శి వి.మనోహర్‌రాజు, DTF అధ్యక్షులు ఎం.రఘుశంకర్‌రెడ్డి, STF ప్రధాన కార్యదర్శి డి. సైదులు, TSPTA ప్రధాన కార్యదర్శి కె.నర్సింహారావు, DGTU ప్రధాన కార్యదర్శి కొమురయ్య తదితరులు పాల్గొని మాట్లాడుతూ "ఉద్యోగ విరమణ అనంతరం పెన్షన్ పొందటం ఉద్యోగి హక్కు. అది పాలకుల దయాదాక్షిణ్యాలతో వేసే భిక్షకాదు. మూడు దశాబ్దాలపాటు సేవచేసి రిటైరైన ఉద్యోగులకు, వారి కుటుంబాలకు సామాజిక భద్రతను కల్పించటం ప్రభుత్వ బాధ్యత". అని 1982లో సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం చారిత్రాత్మకమైన తీర్పునిచ్చింది. కానీ భారత రాజ్యాంగం కంటే న్యాయవ్యవస్థకంటే ప్రపంచ బ్యాంకు ఆదేశాలకే విలువనిచ్చే పాలకులు పెన్షన్‌ను ప్రైవేటీకరించి ఉద్యోగుల ప్రయోజనాలను మార్కెట్ శక్తులకు తాకట్టు పెట్టారని విమర్శించారు.

భారతదేశంలో 1991 నుండి అమలు చేస్తున్న నూతన ఆర్థిక విధానాలలో భాగంగా, ప్రపంచ బ్యాంకు, బహుళ జాతి సంస్థల, భారత పారిశ్రామిక, వాణిజ్య వర్గాల ఒత్తిడితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని అమలులోకి తెచ్చారని, కేంద్రదంలో వాజ్‌పేయిగారి (BJP) నేతృత్వంలోని NDA ప్రభుత్వము 22-12-2003 నాడు PFRDA ఆర్డినెన్స్ ద్వారా CPS నోటిఫికేషన్ జారీచేసి 01-01-2004 నుండి నియమించబడిన కేంద్రప్రభుత్వ ఉద్యోగులను ఈ నూతన పెన్షన్ విధానములోకి తీసుకువచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2004లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం జి.ఓ.లు 653,654,655లను 22.09.2004న ఏకపక్షంగా తీసుకువచ్చి 01.09.2004 నుండి నియామకమైన ఉద్యోగులకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం అమలు పరిచారు. మన దేశంలో పశ్చిమబెంగాల్, త్రిపుర రాష్ట్రాలలో ఇప్పటికీ పాత పెన్షన్ విధానమే కొనసాగుతుంది.

రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణ రాష్ట్రంలో సిపిఎస్ విధానం అమలు చేస్తారా? పాతపెన్షన్ విధానంలోనే కొనసాగుతారా అని PFRDA నుండి లేఖ వస్తే ఉద్యోగులతో మాటమాత్రంగానైనా చర్చించకుండా సిపిఎస్ విధానాన్ని అమలు చేస్తామని వ్రాసి పంపించి, అందివచ్చిన అవకాశాన్ని చేజార్చుకున్నది ప్రస్తుత "ఎంప్లాయీ ఫ్రెండ్లీ ప్రభుత్వం". ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వ నిర్లక్ష్యము వలన 2003 డియస్సీ ఉపాధ్యాయుల, పోలీసు ఉద్యోగాల నియామకాలలో ఆలస్యం జరిగింది. దానితో పాత పెన్షన్ పథకము వర్తించవలసిన వారు కాంట్రిబ్యూటరీ పెన్షన్ లోకి నెట్టబడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన అన్యాయాలను సరిచేస్తామంటున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము 2003 డీయస్సీ అభ్యర్థుల సర్వీసును జూన్ 2004 నుండి నోషనల్‌గా పరిగణించి, వీరికి పాతపెన్షన్ పథకము అమలు చేయాలి.

సిపిఎస్ రద్దుకోసం విశాల ఐక్య వేదికల నిర్మాణం ద్వారా ఉధృతమైన పోరాటాలను నిర్వహించాల్సిన అవసరం ఉన్నది. ఆ క్రమంలోనే ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ **"సిపియస్ రద్దు – పాతపెన్షన్ పునరుద్దరణ"** కోరుతూ **2016 అక్టోబర్ 1న చలో హైదరాబాద్** కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నది. ఈ స్కీమ్ పరిధిలోకి వచ్చే గెజిటెడ్ అధికారి నుండి అటెండర్ వరకు పదవీ వ్యత్యాసాలు లేకుండా సిపియస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెద్దసంఖ్యలో హాజరై పోరాటాన్ని విజయవంతం చేసి, ప్రభుత్వంపై వత్తిడి తేవాలని కోరుతున్నాము.

| | | | |
|---|---|---|---|
| ఎ.నర్సిరెడ్డి | బి.కొండల్‌రెడ్డి | యం.రఘుశంకర్‌రెడ్డి | యు.పోచయ్య |
| TSUTF అధ్యక్షులు | TPTF అధ్యక్షులు | DTF అధ్యక్షులు | STF అధ్యక్షులు |

| | | | | |
|---|---|---|---|---|
| సయ్యద్ షౌకత్ అలి | మసూద్ అహ్మద్ | సిహెచ్.రవి | వి.మనోహరరాజు | ఎం.ఎన్.కిష్టప్ప |
| TSPTA అధ్యక్షులు | TUTA అధ్యక్షులు | TSUTF ప్రధానకార్యదర్శి | TPTF ప్రధానకార్యదర్శి | DTF ప్రధానకార్యదర్శి |